# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 27-09-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (BSNL) 4జీ సేవలను దృశ్య మాధ్యమం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ప్రారంభించారు.**
2. **విద్యా నైపుణ్యాలతో పాలనను అనుసంధానించడం ద్వారా మెరుగైన ఫలితాలు వస్తాయని మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ పేర్కొన్నారు.**
3. **ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్" 126వ సంచిక రేపు ఉదయం 11 గంటలకు ప్రసారం కానుంది.**
4. **పర్యాటకంపై మరింత అవగాహన పెంచేందుకు ఈ రోజు ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.**

==========================

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (BSNL) స్వదేశీ 4జీ సేవలను దృశ్య మాధ్యమం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్,బీఎస్ఎన్ఎల్ డైరెక్టర్ వివేక్ బంజాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..

వాయిస్ 34 సెకన్స్

--------------------------

విద్యా నైపుణ్యాలతో పాలనను అనుసంధానించడం ద్వారా మెరుగైన ఫలితాలు వస్తాయని మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ పేర్కొన్నారు. అమరావతి రాష్ట్ర సచివాలయంలో మంత్రి నారాయణ సమక్షంలో మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, ఊఊా డైరెక్టర్ సిరికొండ రమేశ్ అవగాహన ఒప్పందం పై సంతకాలు చేశారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ..

వాయిస్..30 సెకన్స్

--------------------------

రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాలు 8వ రోజు కొనసాగుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమైన ఉభయ సభలలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా గత ప్రభుత్వ హయంలో నిర్మితమైన గృహాలపై సభ్యుల అడిగిన ప్రశ్నలకు గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సమాధానమిస్తూ..

వాయిస్ 31 సెకన్స్

---------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే “మన్ కీ బాత్” మనసులోని మాట కార్యక్రమం 126వ సంచిక రేపు ఉదయం 11 గంటలకు ప్రసారం కానుంది. మన్ కీ బాత్ తెలుగు అనువాదం ప్రధాని ప్రసంగం అయిన వెంటనే ఒకసారి, రాత్రి 8 గంటలకు మరోసారి ఉభయ తెలుగు రాష్ట్రాలలోని అన్ని ఆకాశవాణి కేంద్రాల ద్వారా ప్రసారమౌతుంది.

---------------------------

పర్యాటకంపై మరింత అవగాహన పెంచేందుకు ఈ రోజు ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఐక్యరాజ్య సమితి పర్యాటక సంస్థ పిలుపు మేరకు 1980 సంవత్సరం నుంచి ప్రతి ఏటా సెప్టెంబర్ 27న ఈ కార్యక్రమం జరుగుతోంది. ఇందులో భాగంగా చిత్తూరు జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 2కె రన్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ..పర్యాటక ప్రాంతాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నాయని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కొన్ని పర్యాటక ప్రాంతాల ద్వారా తెలుసుకునే అవకాశం ఉందని తెలిపారు.

---------------------------

త్వరలో బీసీ అభ్యర్థుల కోసం ఉచిత సివిల్ సర్వీసెస్ కోచింగ్‌ను ప్రారంభించనున్నట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ప్రకటించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి ఎస్. సవితను ఏపీ బీసీ స్టడీ సర్కిల్ స్టేట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు నిన్న కలిశారు. బీసీ సంక్షేమ శాఖకు స్కోచ్ అవార్డు వచ్చినందుకు మంత్రిని వారు సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తొలి దశలో వంద మంది బీసీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అందజేయనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ పరీక్షలకు కూడా ఉచిత కోచింగ్ సదుపాయం కల్పిస్తామని మంత్రి సవిత స్పష్టం చేశారు.

---------------------------

ప్రజాసేవ, సుపరిపాలనకు ప్రాధాన్యమిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు కృషి చేస్తోంది. “సేవా పర్వ్” పేరుతో ఆకాశవాణి విజయవాడ ప్రాంతీయ వార్తా విభాగం ప్రత్యేక కథనాలను అందిస్తోంది. ఇంటర్నెట్ విప్లవం ద్వారా దేశంలోని గ్రామాలు, నగరాలను కేంద్ర ప్రభుత్వం ఎలా అనుసంధానించిందో ఈరోజు తెలుసుకుందాం.

..వాయిస్.. 1.22 సెకన్లు

---------------------------

వస్తు సేవల పన్ను – జిఎస్టీ సంస్కరణల్లో భాగంగా కొన్ని వస్తువులపై జిఎస్టీ ని సరళతరం చేస్తూ కేంద్ర

ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై కృష్ణాజిల్లా వాసులు హర్షం వక్తం చేస్తున్నారు. మచిలీపట్నానికి చెందిన లక్కిశెట్టి బాలాజీ ఈ అంశంపై ఆకాశవాణితో మాట్లాడుతూ..

వాయిస్ 31 సెకన్స్

---------------------------

పోషకాహారం తీసుకోవడం వల్లే ఆరోగ్యకరంగా ఉంటామని అంగన్ వాడీ సెక్టార్ పర్యవేక్షకులు గౌస్య బేగం అన్నారు. శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలం నివగాం అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో పోషణ మాసోత్సవాల్లో భాగంగా నిన్న అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..అందుబాటులో ఉన్న ఆకుకూరలు,పండ్లు, ఇతర పదార్థాల్లో ఉండే పోషక విలువల గురించి వివరించారు

---------------------------

వాయవ్య, మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ దిశగా కదులుతూ ఉత్తరాంధ్ర–దక్షిణ ఒడిశా తీరంలో వాయుగుండంగా బలపడిందని, ఈరోజు దక్షిణ ఒడిశాలోని గోపాల్‌పుర్ వద్ద తీరం దాటిందని అమరావతి లోని వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతారవరణ శాఖ అధికారులు తెలిపారు.

========================